విశ్రాంత ఉపాధ్యాయులకు సన్మానం



విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెల్పింగ్ హ్యాండ్ సంస్థ సభ్యులు

జామి: మండలంలోని విజినిగిరి గ్రామంలో హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో గతంలో పని చేసి ఉద్యోగ విరమణ చేసిన 11 మంది విశ్రాంత ఉపాధ్యాయులను హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి ఘనంగా సత్కరించారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు సిరికి బాపనాయుడు, చీమలపాటి సూర్యనారాయణ,పాలెపు బంగారు చిట్టి, కొమ్మినేని నరసింహమూర్తి, తొత్తడి చిన్నమ్మలు, గొర్రెపాటి జోగినాయుడు, దనియాల సీతారామయ్య, వానపల్లి నరసింగరావు, కాకర సన్యాసిరావు, పట్నాల ఎర్నిబాబు, వేమన వెంకటరమణ చేతుల మీదుగా 20మంది పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. సర్పంచ్ కిలారి సూర్యారావు, ఉప సర్పంచ్ మజ్జి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తాత్రాజు అప్పారావు, హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

8వ తేదీ నుంచి పవిత్రోత్సవాలు

జామి: అన్నంరాజుపేట పంచాయతీ మధుర గ్రామం పుష్పగిరిలోని పురాతన వేణుగోపాల స్వామి ఆలయంలో ఈనెల 8వ తేదీ నుంచి 11వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఫణిహారం సీతారామచార్యులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. 8న యాగద్రవ్య ఆలయ ప్రదక్షిణ ఉత్సవం, విశేషహోమాలు, వేదపారాయణం, పవిత్ర ప్రతిష్ఠ, 9న హోమాలు, స్వామికి పవిత్ర సమర్పణ, మహానివేదన, 10న సామూహిక లక్ష కుంకమార్చన ,రథోత్సవం,11న స్వామివారికి విశేష అలంకరణ,ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠ

గంట్యాడ: కొండతామరపల్లిలోని వేణుగోపాలస్వామి ఆలయంలో శ్రీకృష్ణుడు, వినాయకుడు, లక్ష్మీ దేవి విగ్రహాలను సర్పంచ్ కొడెల ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో సోమవారం ప్రతిష్ఠించారు. వేదపండితులు గ్రామస్తులతో చండీహోమం, ప్రత్యేక పూజలు చేయించారు. రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ఈశ్వరమ్మ, పెద్దలు శ్రీనివాసరావు, చంద్ర మ్మ, గంగునాయుడు, కృష్ణ, వెంకటరావు పాల్గొన్నారు.







సంక్షేమ బోర్డు ఏర్పాటు శుభపరిణామం

కొత్తవలస: సంచార జాతుల సంక్షేమ బోర్డును కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయడం శుభపరిణామమని సంచార జాతుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.త్రినాథరావు అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎట్టకేలకు సంచార జాతుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సంక్షేమ బోర్డు ఏర్పాటుతో పాటు పాలక మండలి నియామకానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ బోర్డు సంచార జాతుల ఆర్థికాభివృద్ధికి సహాయపడనుందని చెప్పారు.





మృతదేహంతో నిరసన



మృతదేహంతో నిరసన తెలుపుతున్న ముస్లిం కుటుంబాలు

వేపాడ: మండలంలోని జాకేరు గ్రామంలో ముస్లింలకు శ్మశాన వాటిక స్థలం లేకపోవడంతో ఆదివారం ముస్లిం స్త్రీ మృతదేహంతో నిరసన తెలిపారు. గ్రామానికి చెందిన ముస్లింలకు శ్మశాన వాటికకు ప్రత్యేక స్థలం కేటాయించాలని కొన్నేళ్లుగా కోరుతున్నప్పటికీ కేటాయించలేదని ముస్లింలు ఈ సందర్భంగా వాపోయారు. సోమవారం ముస్లిం మహిళ మృతదేహంతో ముస్లింలు నిరసన వ్యక్తం చేస్తున్న విషయం తహసీల్దార్ దృష్టికి రావడంతో గ్రామ సర్పంచ్ బుద్దా చిన్నమ్మలు, అప్పలనాయుడు దంపతులు స్పందించి ముస్లిం పెద్దలతో సంప్రదింపులు నిర్వహించి రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. పాలమరశెట్టి జగ్గారావు కళ్లం సమీపంలో ముస్లింలకు ఐదు సెంట్ల భూమిని గుర్తించి శ్మశాన వాటికకు కేటాయిస్తామన్నారు. అలాగే కేటాయించిన స్థలంలో ఎంపీపీ లేదా పంచాయతీ నిధులతో ప్రహరీ నిర్మిస్తామని సర్పంచ్ దంపతులు చెప్పడంతో ముస్లిం పెద్దలు ఎస్‌కె యాకూబ్, ఎస్‌కె ఉస్మాన్, ఎస్‌కె అబ్దుల్ సమక్షంలో సమస్య పరిష్కారమైంది. దీంతో మృతిచెందిన ముస్లిం స్త్రీని శ్మశాన వాటికకు కేటాయించిన స్థలంలో ఖననం చేశారు.























క్లుప్తంగా

ఉప సర్పంచ్‌ల ఎన్నిక



గంట్యాడ: నరవ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన కొండమ్మకు ధ్రువపత్రం అందజేస్తున్న రిటర్నింగ్ అధికారి భానోజీరావు

గంట్యాడ: మండలంలోని మూడు గ్రామ పంచాయతీల ఉపసర్పంచ్ పదవులకు సోమవారం ఎన్నికలు నిర్వహించారు. నరవ పంచాయతీ ఉప సర్పంచ్‌గా కనకల కొండమ్మ ఎన్నికయ్యారు. ఈమెకు జెడ్పీటీసీ వర్రి నరసింహమూర్తి, సర్పంచ్ పతివాడ భాస్కరరావు, ఎంపీటీసీ మోపాడ అప్పలరాజు అభినందనలు తెలిపారు. లక్కిడాం ఉప సర్పంచ్‌గా వేచలపు నాయుడు, జగ్గాపురం ఉప సర్పంచ్‌గా మజ్జి పార్వతి ఎన్నికయ్యారు.

బొండపల్లి: దేవుపల్లి పంచాయతీ ఉప సర్పంచ్‌గా గాదం రాజేంద్ర కుమార్ ఎన్నికయ్యారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

లక్కవరపుకోట: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలోని కొట్యాడ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బి.పద్మావతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సోమవారం ఆటల పోటీలు నిర్వహించారు. ప్రధానంగా ఉపాధ్యాయినిలకు మ్యూజికల్ చైర్, షటిల్ బ్యాడ్మింటన్, లెమన్ అండ్ స్పూన్, రన్నింగ్ పోటీలు నిర్వహించారు.

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు వీరే..

విజయనగరం అర్బన్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల జాబితాను విద్యాశాఖ సోమవారం విడుదల చేసింది. వివిధ కేటగిరీల్లో 66 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపిక చేసింది. ఆంగ్లమాధ్యమ ఉపాధ్యాయులకు నిర్వహించిన పురస్కారపరీక్ష నుంచి ఎంపిక చేసిన మరో నలుగురికి ప్రత్యేక అవార్డులు ప్రకటించింది. ఈ ఏడాది జిల్లాలోని 70 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు విజయనగరం కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించే ఉపాధ్యాయదినోత్సవ కార్యక్రమంలో అవార్డులు అందజేస్తామని డీఈఓ బి.లింగేశ్వరరెడ్డి తెలిపారు. గజపతినగరం, చీపురుపల్లి, శృంగవరపుకోట నియోజకవర్గాల్లో కేటగిరీ వారీగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి.

ప్రధానోపాధ్యాయులు గ్రేడ్-2 కేటగిరిలో..

- ఏ.శ్రీనివాసరావు (పీజీ హెచ్ఎం, టీడబ్ల్యూఏహెచ్ఎస్ బాలురు హైస్కూల్ కే.జి.పూడి), వేపాడ మండలం
- టి.జయశ్రీ (ప్రిన్సిపాల్, ఏపీ ఎస్‌డబ్ల్యూఆర్ఎస్ వియ్యంపేట), కొత్తవలస మండలం
- బి.ఉమామహేశ్వరరావు (జెడ్పీహెచ్ఎస్ బొండపల్లి),
- సీహెచ్.పద్మావతి (జెడ్పీహెచ్ఎస్, కుమరాం), జామి మండలం

స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో..

- ఎం.రమణ (తెలుగు), బుదరాయివలస హైస్కూల్, మెరకముడిదాం మండలం
- అరసాడ సురేంద్ర (బయాలజీ), ధర్మవరం హైస్కూల్, ఎస్.కోట మండలం
- టి.నాగరాజు (సోషల్), గరుగుబిల్లి హైస్కూల్, మెరకముడిదాం మండలం
- బి.మహేశ్వరరావు (మ్యాథ్స్), ఆర్.సి.పురం హైస్కూల్, దత్తిరాజేరు మండలం
- జె.పోలారావు (సోషల్), జిన్నాం హైస్కూల్, గజపతినగరం మండలం
- పి.శ్రీదేవి (టీజీటీ సైన్స్), మదనాపురంమోడల్ స్కూల్, గజపతినగరం మండలం
- అజ్జాడ నరేష్ (ఫిజికల్ సైన్స్), కొట్యాడ హైస్కూల్, ఎల్.కోట మండలం
- టీ.కిశోర్ (హిందీ), ట్రైబల్ వెల్ఫేర్ బాలుర స్కూల్, ఎస్.కోట మండలం
- జి.సత్యవతి (పీజీటీ ఇంగ్లిష్), కేజీబీవీ ఎల్.కోట,
- పల్లి శ్రీనివాసరావు (ఇంగ్లిష్), గొట్లాం హైస్కూల్, బొండపల్లి మండలం

సెకండరీ గ్రేడ్ టీచర్స్ కేటగిరిలో..

- ప్రేమ రామచంద్రరావు (కంటకాపల్లి) కొత్తవలస మండలం
- బంకపల్లి శివప్రసాదరావు (చినమధుపాడ) గంట్యాడ మండలం,
- పూడి మహేష్ (కె.పనసలపాడు), బొండపల్లి మండలం
- శంబర శారద (అలజంగి) చీపురుపల్లి మండలం
- టి.రమేష్ (సరయ్యవలస), దత్తిరాజేరు మండలం
- తీడ రామారావు (మల్లునాయుడుపేట), గజపతినగరం మండలం
- వల్లూరి రామబ్రహ్మం (కొటారుబిల్లి జంక్షన్), గంట్యాడ మండలం
- బి.నాగేశ్వరరావు (గోషాడ), గుర్ల మండలం
- ఎం.వి.సత్యనారాయణ (అట్టాడ) జామి మండలం
- దూసి లక్ష్మి (గాంధీనగర్), కొత్తవలస మండలం
- డోకుల నాగమణి (కె.ఎం.వి.పాలెం), ఎల్.కోట మండలం
- దన్నాన అప్పలనాయుడు (బైరిపురం), మెరకముడిదాం మండలం
- కాపుగంటి జగదీశ్వరి (టి.బి.వర) ఎస్.కోట మండలం
- పి.సత్యనారాయణ (చామలాపల్లి), వేపాడ మండలం

ఇంగ్లిష్ మాధ్యమ టీచర్ల ప్రావీణ్య పరీక్ష అవార్డులు

- దారా అనురాధ (బయాలజీ స్కూల్ అసిస్టెంట్) చీపురుపల్లి హైస్కూల్.

పార్టీలకతీతంగా అర్హులందరికీ పింఛన్లు



లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు అందజేస్తున్న ఎంపీడీఓ, నాయకులు

చీపురుపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులందరికీ పారదర్శకంగా పింఛన్లు మంజూరవుతున్నాయని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు అన్నారు. మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లను సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ కె.రామకృష్ణరాజుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాజాగా మండలంలో 308 మందికి పింఛన్లు మంజూరయ్యాయని చెప్పారు. వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి అయిన తర్వాత అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ, పార్టీలతో సంబంధం లేకుండా పెన్షన్ మంజూరు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలకు లంచాలు ఇచ్చిన వారికి, టీడీపీ సానుభూతి పరులకే పింఛన్ మంజూరు చేసేవారని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బెల్లాన వంశీకృష్ణ, పతివాడ రాజారావు, ఇప్పిలి తిరుమల, కోరుకొండ దాలయ్య, ఇప్పిలి కృష్ణ, పీతల మురళి, మీసాల ఈశ్వరరావు పాల్గొన్నారు.

చెత్త సేకరణ బుట్టల పంపిణీ



డస్ట్ బిన్‌లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ హైమావతి

గంట్యాడ: మండలానికి ప్రభుత్వం సరఫరా చేసిన చెత్త సేకరణ బుట్టలను గ్రామాల్లో ఇంటింటికీ పంపిణీ చేసేందుకు పంచాయతీల సర్పంచ్‌లు, గ్రీన్ అంబాసిడర్లకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పీరుబండి హైమావతి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లు రోజూ ఇంటింటికీ వెళ్లి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలని సూచించారు. ఎంపీడీఓ భానోజీరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన



దత్తిరాజేరు తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

వేపాడ/బొండపల్లి/లక్కవరపుకోట/ దత్తిరాజేరు/ శృంగవరపుకోట: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని ఆరోపిస్తూ సీపీఎం సమర భేరీ కార్యక్రమంలో భాగంగా వేపాడ,బొండపల్లి, లక్కవరపుకోట,దత్తిరాజేరు, శృంగవరపుకోట తహసీల్దార్ కార్యాలయాల వద్ద సీపీఎం నాయకులు సోమవారం నిరసన తెలిపారు. సీపీఎం నాయకులు మాట్లాడుతూ నిత్యావసర సరుకులు ధరలు తగ్గించాలని, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. నాడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని హామీ ఇచ్చారని, ఏడాదికి కనీసం 50 వేల ఉద్యోగాలైనా కల్పించలేదని ఆరోపించారు. గ్యాస్,పెట్రోల్ ,నిత్యావసర సరుకుల ధరలను ఇష్టారీతిగా పెంచేస్తున్నారని మండిపడ్డారు.అనంతరం తహసీల్దార్‌లు, డీటీలకు వినతిపత్రాలు అందజేశారు.

బహుళ పంటలతో అధిక ఆదాయం



కూరగాయల సాగును పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారి హేమసుందర్

వేపాడ: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఏటీఎం మోడల్(ఏడాది మొత్తం సాగు చేయడం)లో బహుళ పంటలను సాగు చేయడం వల్ల అధిక ఆదాయం ఆర్జించవచ్చని ప్రకృతి వ్యవసాయ రీజనల్ అధికారి హేమసుందర్ అన్నారు. ఎస్.కోట సీతారాంపురం గ్రామంలో రైతులు ఏటీఎం మోడల్‌లో సాగు చేస్తున్న కూరగాయల పంటలను సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 సెంట్ల విస్తీర్ణంలో నాలుగు అడుగుల బెడ్స్‌ను తయారు చేసుకుని వాటిపై బీట్ రూట్, క్యారెట్, ముల్లంగి, మొక్కజొన్న, బెండ, చిక్కుడు, వంగ టమాట, మిరప తదితర పంటలను ఏడాది మొత్తం సాగుచేయవచ్చన్నారు. విత్తనాలను విత్తేముందు బీజామృతంతో శుద్ధిచేసుకోవాలని సూచించారు. సుస్థిర వ్యవసాయ కేంద్రం క్లస్టర్ కో-ఆర్డినేటర్ వెంకటరావు పాల్గొన్నారు.







నేడు మెగా రక్తదాన శిబిరం

- జెడ్పీ చైర్మన్ పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు

కొత్తవలస: జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించనున్నట్లు రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడుబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక వాగ్దేవి కళాశాల ఆవరణలో విశాఖపట్నం రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశామని,యువత, పార్టీ నాయకులు రక్తదానం చేసేందుకు ముందుకురావాలనిక కోరారు. అలాగే మండల కేంద్రంలోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు కేక్ కట్ చేసి, 500 మందికి వస్త్రదానం చేయనున్నట్లు తెలిపారు.మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ కార్పొరేషన్‌ల డైరెక్టర్లు, పార్టీ నాయకులు,కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

నోట్ పుస్తకాల పంపిణీ



సత్యసాయి సేవాసంస్థ అందజేసిన నోట్ పుస్తకాలతో సోంపురం హైస్కూల్ విద్యార్థులు

వేపాడ: మండలంలోని సోంపురం హైస్కూల్, అరిగిపాలెం, జగ్గయ్యపేట ప్రాథమిక పాఠశాలలకు చెందిన 452 మంది విద్యార్థులకు సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. సత్యసాయి సేవా సంస్థ సభ్యుడు కుమారస్వామి సోంపురం హెచ్ఎం బి.పి.ఏ రాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫ్యాన్లు, నోట్ పుస్తకాల వితరణ



గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఫ్యాన్లు అందజేస్తున్న వాసవీ క్లబ్ సభ్యులు

వేపాడ: మండల వాసవీ క్లబ్ సభ్యులు స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలకు రెండు ఫ్యానులు , వీలుపర్తి ఆర్సీఎం పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను సోమవారం వితరణ చేశారు. వాసవీ క్లబ్ గవర్నర్ ఆత్మకూరు సతీష్, వైస్ గవర్నర్ సాంబమూర్తి, రీజనల్ చైర్మన్ వంకదార సుశీల, జోనల్ చైర్మన్ సంపత్ కుమార్, మండల వాసవీ క్లబ్ అధ్యక్షుడు కొత్త కిశోర్, ట్రెజరర్ కె.వి.ఎస్.నారాయణ పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థినులు, వైద్య సిబ్బంది

కొత్తవలస: మండలంలోని అడ్డూరువానిపాలెం గ్రామంలో స్థానిక కేజీబీవీ విద్యార్థినులతో కలిసి కొత్తవలస పీహెచ్‌సీ ఆప్తాలమిక్ ఆఫీసర్ సీహెచ్.ఈశ్వరరావు ఆధ్వర్యంలో నేత్రదానంపై సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆప్తాలమిక్ ఆఫీసర్ మాట్లాడుతూ మరణానంతరం నేత్రాలు మట్టిలో కలిసిపోకుండా మరో ఇద్దరు అంధులకు కంటి చూపు ప్రసాదించేలా నేత్రదానం చేయాలని సూచించారు. కేజీబీవీ ఎస్ఓ కె.విజయకుమారి, వైద్య సిబ్బంది జె.వి.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కెంగువలో మెగా వైద్యశిబిరం

బొండపల్లి(గజపతినగరం): గజపతినగరం మండలంలోని కెంగువ గ్రామంలో గుడివాడ కార్తికేయ వర్ధంతిని పురస్కరించుకుని అతని తల్లిదండ్రులు అచ్చింనాయుడు, విజయ మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని కార్తికేయ స్మారక గ్రంథాలయం వద్ద నిర్వహించిన ఈ శిబిరానికి కెంగువతో పాటు చుట్టుపక్క గ్రామాల నుంచి 300 మంది ప్రజలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు వై.రాజేష్, లాలస, ఎల్.వంశీకృష్ణ,బి.దినేష్ సేవలందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. జనవిజ్ఞాన వేదిక జాతీయ నాయకులు గండ్రేటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.


















గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.